# మన భూమి

భూమి – ఆవిర్భావం, భూమి – ఆవరణాలు, భూచలనాలు – వాటి ఫలితాలు, భూ అంతర్భాగం, భూపటలం, మహాసముద్రాలు, శీతోష్ణస్థితి అంశాలు.

1. ''నీహారిక'' అనే గ్రహాల ఆవిర్భావ పరికల్పనను వివరించినవారు –
ఎ) కాంట్ బి) చాంబర్లీన్ సి) మౌల్టన్ డి) జెఫ్రిన్
2. ''గ్రహాకాల పరికల్పన''ను రూపొందించినవారు –
ఎ) కాంట్ – లాప్‌లే బి) చాంబర్లీన్ – మౌల్టన్ సి) జెఫ్రిన్ – జీన్స్ డి) జైఫ్రిన్ – మౌల్టన్
3. విశ్వ ఆవిర్భావ సిద్ధాంత (Big bang) రూపకర్త –
ఎ) ఇమ్మానుయల్ కాంట్ బి) ఎఫ్.ఆర్.మౌల్టన్ సి) ఆర్.ఏ.లిటిల్‌టన్ డి) జి.ఎ.లిమిటియర్
4. సౌరకుటుంబంలో గ్రహాలెన్ని –
ఎ) 7 బి) 8 సి) 9 డి) 10
5. క్రింది వాటిలో సరైన క్రమం –
ఎ) విశ్వం → పాలపుంత → నక్షత్రాలు → గ్రహాలు
బి) గెలాక్సి → విశ్వం → నక్షత్రాలు → పాలపుంత
సి) విశ్వం → నక్షత్రాలు → గెలాక్సి → పాలపుంత
డి) గెలాక్సి → నక్షత్రాలు → పాలపుంత → గ్రహాలు
6. 'ఆట్మాస్' అంటే – (టెట్ – జూలై, 2011)
ఎ) నీరు బి) అణువులు సి) రాయి డి) ఆవిరి
7. భూమి రాతిపొరను ఏమని పిలుస్తారు –
ఎ) అట్మాస్పియర్ బి) హైడ్రోస్పియర్ సి) లితోస్పియర్ డి) బయోస్పియర్
8. వాతావరణంలో అధికంగా ఉండే వాయువు –
ఎ) ఆక్సిజన్ బి) కార్బన్ డై ఆక్సైడ్ సి) జడవాయువు డి) నైట్రోజన్
9. ''ఖండ చలన సిద్ధాంతం'' ప్రతిపాదించినవారు?
ఎ) జార్జెస్ అబెలిమిటయర్ బి) వెజినర్ సి) మోర్గాన్ డి) జేమ్స్ జీన్స్
10. పూర్వకాలంలోనున్న 'టెథిస్ సముద్రం'నకు దక్షిణంగా ఉన్న భూమి?
ఎ) పేంజియా బి) పెంథాల్సా సి) అంగారా డి) గోండ్వానా
11. వెజినర్ ప్రకారం ఒకే ఖండంగా ఉన్న భూభాగం?
ఎ) పేంజియా బి) పెంథాల్సా సి) లారెన్షియా డి) గోండ్వానాలాండ్

12. భూమి ఉపరితలంలో జలభాగం?

ఎ) 71% బి) 77% సి) 29% డి) 21%

13. అతి చిన్న మహాసముద్రం?

ఎ) అరేబియా బి) హిందూ సి) ఆర్కిటిక్ డి) అంటార్కిటిక్

14. ఎత్తైన పర్వతాలు?

ఎ) అగ్నిపర్వతాలు బి) అవశిష్ట పర్వతాలు సి) ముడత పర్వతాలు డి) ఖండ పర్వతాలు

15. ''గ్రేబెల్ (Grabe )'' అంటే?

ఎ) ముడుత పర్వతాల్లోని భూఅంతర్భాగం

బి) ఖండపర్వతాల్లో కుచించుకుపోయిన భాగం

సి) అగ్నిపర్వతాల్లోని శిలాద్రవం

డి) అవశిష్ట పర్వతాల్లోని వికోషికరణం చెందిన భాగం

16. హిమాలయాలు?

ఎ) ముడుత పర్వతాలు బి) అవశిష్ట పర్వతాలు సి) అగ్నిపర్వతాలు డి) ఖండ పర్వతాలు

17. ఆరావళి పర్వతాలు?

ఎ) అగ్ని పర్వతాలు బి) ముడుత పర్వతాలు సి) ఖండ పర్వతాలు డి) అవశిష్ట పర్వతాలు

18. ఎత్తైన పీఠభూములు?

ఎ) ఖండాంతర పీఠభూములు బి) పర్వాతాంతర పీఠభూములు

సి) పర్వతపాద పీఠభూములు డి) పైవేవీ కావు

19. పర్వతాంతర పీఠభూమి?

ఎ) అప్పలేషియన్ పీఠభూమి బి) బొలీవియా పీఠభూమి

సి) కోలరాడో పీఠభూమి డి) పెటగోనియా పీఠభూమి

20. కిందివాటిలో సరికాని జత?

ఎ) రాకీ పర్వతాలు – ఉత్తర అమెరికా బి) ఆండీస్ పర్వతాలు – దక్షిణ అమెరికా

సి) వెసూవియస్ – ఇటలీ డి) కిలిమింజారో – జపాన్

21. జపాన్‌లోని అగ్నిపర్వతం?

ఎ) ఫ్యూజియామా బి) ఫుకుషిమా సి) క్రాకటోవా డి) నార్కోండం

22. టిబెట్ పీఠభూమి?

ఎ) ఖండాంతర పీఠభూమి బి) పర్వతపాద పీఠభూమి

సి) పర్వతాంతర పీఠభూమి డి) వికోషీకరణ పీఠభూమి

23. భారతదేశంలోని నిక్షేపిత మైదానాలు?

ఎ) లడక్ మైదానం బి) గంగా మైదానం సి) పశ్చిమతీర మైదానం డి) తూర్పుతీర మైదానం

SAKSHI

24. ప్రపంచంలో లోతైన అగాధదరి?

ఎ) రోమాంచో బి) టస్కరోరా సి) మెరియానా డి) సుండా

25. ''జలసంధి'' అంటే?

ఎ) జలభాగాలను, భూభాగాలను వేరుచేసే సన్నని సముద్ర భాగం

బి) జలభాగాలను, భూభాగాలను కలిపే సన్నని సముద్ర భాగం

సి) భూభాగాలను కలుపుతూ, జలభాగాలను వేరుచేసే సముద్ర భాగం

డి) జల భాగాలను కలుపుతూ, భూభాగాలను వేరుచేసే సముద్ర భాగం

26. ప్రధాన భూభాగంలోకి చొచ్చుకువచ్చిన సముద్ర భాగాన్ని ఏమంటారు?

ఎ) సింధు శాఖ బి) అగ్రము సి) రిడ్జ్ డి) ట్రెంచ్

27. నయాగరా జలపాతం ఎక్కడ ఉంది?

ఎ) దక్షిణ అమెరికా బి) ఉత్తర అమెరికా సి) ఆఫ్రికా డి) ఆసియా

28. నదుల క్రమక్షయం వల్ల ఏర్పడేవి?

ఎ) జలపాతాలు బి) డెల్టాలు సి) లోయలు డి) పగులు లోయలు

29. భూమి ఉపరితలం నుంచి పైకి వెళ్లేకొద్దీ వాతావరణ పీడనం?

ఎ) తగ్గుతుంది బి) పెరుగుతుంది సి) మార్పు ఉండదు డి) చెప్పలేం

30. అధిక సాంద్రత ఉండే వాతావరణ పొర?

ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) ఐనో డి) మిసో

31. కిందివాటిలో సరికానిది?

ఎ) ట్రోపో ఆవరణం – జీవరాశులకు ముఖ్యమైంది

బి) స్ట్రాటో ఆవరణంలో – విమానాలు ప్రయాణం చేస్తాయి

సి) ఐనో ఆవరణం రేడియో తరంగాలను పరావర్తనం చేస్తుంది డి) పైవేవీ కావు

32. గాలి వేగాన్ని కొలవడానికి ఉపయోగించే పరికరం (టెట్–జూలై–2011)

ఎ) ఆర్ద్రతా మాపకం బి) ఆల్టీమీటర్ సి) పవనవేగ మాపకం డి) భారమితి

33. వాయు పీడనాన్ని తెలుసుకోవడానికి ఉపయోగించే పరికరం?

ఎ) బారోమీటర్ బి) అనీమోమీటర్ సి) హైగ్రోమీటర్ డి) హైడ్రోమీటర్

34. కిందివాటిలో సరైనది?

ఎ) వాయుచలనం అధిక పీడన ప్రాంతం నుంచి అల్పపీడన ప్రాంతం దిశగా ఉంటుంది

బి) వాయుపీడనం ఉష్ణోగ్రత వ్యత్యాసాలను బట్టి మారుతుంది

సి) వాయుసాంద్రత కాలాన్ని బట్టి, స్థలాన్ని బట్టి మారుతుంది డి) పైవన్నీ

35. ప్రామాణిక వాతావరణ పీడనం?

ఎ) 1083 మిల్లీబార్లు బి) 1013 మిల్లీబార్లు సి) 870 మిల్లీబార్లు డి) 780 మిల్లీబార్లు

**36. కిందివాటిలో వాతావరణ పీడనాన్ని ప్రభావితం చేయని అంశం?**

ఎ) వాయు ప్రవాహాలు బి) సముద్ర ప్రవాహాలు సి) నీటి ఆవిరి డి) ఉష్ణోగ్రత

**37. అత్యధిక వాతావరణ పీడనం నమోదైన ప్రాంతం?**

ఎ) మరియానా ద్వీపం బి) హవాయి ద్వీపం సి) సైబీరియా డి) కురైల్ ద్వీపం

**38. అల్పపీడన మేఖల ఏర్పడే ప్రాంతం?**

ఎ) 0° - 10° ల ఉత్తర, దక్షిణార్ధ గోళ ప్రాంతం

బి) 23 $^1/_2$° - 35° ల ఉత్తరార్ధ గోళ ప్రాంతం

సి) 23 $^1/_2$° - 35° ల దక్షిణార్ధ గోళ ప్రాంతం

డి) 45° - 66 $^1/_2$° ల ఉత్తర, దక్షిణార్ధ గోళ ప్రాంతం

**39. 'కొరియాలిస్ ఎఫెక్ట్' అంటే?**

ఎ) భూమధ్యరేఖ వద్ద ఉండే గురుత్వాకర్షణ శక్తి

బి) ధ్రువ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే గురుత్వాకర్షణ శక్తి

సి) భూపరిభ్రమణం వల్ల ఉత్పత్తి అయ్యే శక్తి

డి) భూభ్రమణం వల్ల విడుదలయ్యే శక్తి

**40. స్థిర పవనాలు**

ఎ) రుతు పవనాలు బి) ప్రపంచ పవనాలు సి) స్థానిక పవనాలు డి) చక్ర వాతాలు.

**41. ఋతుపవన కాలంలో వీచే పవనాలు ఈ కింది రకానికి చెందుతాయి. – (Tet -July 2011)**

ఎ) కాలాన్ని బట్టి వీచే పవనాలు బి) స్థానిక పవనాలు

సి) ప్రపంచ పవనాలు డి) స్థానిక, ప్రపంచ పవనాలు

**42. ఉష్ణ మండల పవనాలు**

ఎ) వ్యాపార పవనాలు బి) స్థానిక పవనాలు సి)ఋతుపవనాలు డి)ప్రపంచ పవనాలు

**43. ''మిస్ట్రాల్'' (mistral) అనగా**

ఎ) పశ్చిమ పవనం బి) కాలాన్ని బట్టి వీచే పవనం సి) వ్యాపార పవనం డి) స్థానిక పవనం

**44. ''ఉత్పతనం'' అంటే**

ఎ) ద్రవ రూపంలోని నీరు ఆవిరిగా మారుట

బి) ఘన రూపంలోని మంచు నేరుగా వాయువుగా మారుట

సి) నీటి ఆవిరి నీరుగా మారుట

డి) ద్రవం ఘన రూపంలోనికి మారుట

**45. గాలిలోఉండే నీటి ఆవిరి పరిమాణ నిష్పత్తిని ఏమంటారు?**

ఎ) వాతావరణ ఆర్ద్రత బి) విశిష్ట ఆర్ద్రత సి) సాపేక్ష ఆర్ద్రత డి) నిర్దిష్ట ఆర్ద్రత

46. ''స్లీట్'' అనగా

ఎ) భూమిపై ఏర్పడే మంచుపొర బి) భూమిపై ఏర్పడే పొగమంచు

సి) భాష్పోత్సేకం డి) తుషార బిందువులు.

47. మనదేశంలో వేసవిలో అధికంగా వచ్చే వర్షం

ఎ) చక్రవాత వర్షపాతం బి) నిమ్నోన్నత వర్షపాతం

సి) ఉష్ణ మండల వర్షపాతం డి) సంవాహన వర్షపాతం

48. ఆస్ట్రేలియాలో కురిసే చక్రవాతాలు

ఎ) విల్లీ – విల్లీలు బి) తుఫాన్‌లు సి) టైఫూన్‌లు డి) హరికేనులు.

49. శీతల వాయువులు, కవోష్ణ వాయువులను ఢీకొన్నపుడు సంభవించేవి

ఎ) ఉష్ణ మండల చక్రవాతాలు బి) సమశీతోష్ణ మండల చక్రవాతాలు.

సి) పర్వతీయ వర్షపాతాలు డి) పైవన్నీ

50. క్రింది వాటిలో సరైనది

ఎ) భూమధ్య రేఖా ప్రాంతంలో వర్షం ఎక్కువగా ఉంటుంది

బి) ఎత్తైన ప్రదేశాలలో వర్షం ఎక్కువగా ఉంటుంది.

సి) అల్ప పీడన ప్రాంతంలో వర్షం అధికంగా ఉంటుంది.

డి) పైవన్నీ

51. సముద్ర నీటి మట్టం పెరిగినపుడు ఏర్పడే తరంగాలు

ఎ) తిర్యక్ తరంగాలు బి)అనుదైర్ఘ్య తరంగాలు

సి) పర్వావేలా తరంగాలు డి) లఘువేలా తరంగాలు

52. పోటు – పాటులకు కారణం

ఎ) భూగురుత్వాకర్షణ బి) సూర్య చంద్రుల గురుత్వాకర్షణ

సి) కొరియాలిస్ ఎఫెక్ట్ డి) సునామీలు

53. సూర్యుడు, భూమి, చంద్రుడు ఏఏ రోజుల్లో ఒకే సరళరేఖపై ఉండును

ఎ) అమావాస్య – పౌర్ణమి బి) బహుళ అష్టమి – శుక్ల అష్టమి

సి) అమావాస్య – అష్టమి డి) పౌర్ణమి – అష్టమి.

54. అతి పెద్దదైన, లోతైన మహాసముద్రం (Tet - July, 2011)

ఎ) అట్లాంటిక్ మహాసముద్రం బి) పసిఫిక్ మహాసముద్రం

సి) హిందూ మహాసముద్రం డి) ఆర్కిటిక్ మహాసముద్రం

55. ''అట్లాస్ పర్వతాలు' ఉన్న ప్రదేశం

ఎ) యూరప్ బి) ఆస్ట్రేలియా సి) ఆసియా డి) ఆఫ్రికా

56. **భూ ఉపరితలానికి దిగువన ఉండే శిలాద్రవం**

ఎ) లావా బి)మేగ్మా సి) క్రేటార్ డి) కండ్యూట్

57. **క్రియాశీలఅగ్నిపర్వతం**

ఎ) బారెన్ బి) నార్కొండం సి) కిలిమింజారో డి) ఫ్యూజీయామా

58. **పసిఫిక్ పరివేష్టిత మేఖలలో ప్రసిద్ధి చెందిన అగ్నిపర్వతం**

ఎ) వెసూలియస్ బి) కిలిమింజారో సి) ఫ్యూజీయామా డి)స్ట్రాంబోలి

59. **భూకంప నమోదు కేంద్రాలకు వేగంగా చేరే తరంగాలు**

ఎ) P – తరంగాలు బి) S– తరంగాలు సి) L – తరంగాలు డి) V – తరంగాలు

60. **ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని తరంగాలు**

ఎ) లవ్ తరంగాలు బి) ర్యాలీ తరంగాలు సి) P – తరంగాలు డి) S – తరంగాలు

61. **భూకంప తరంగాలను నమోదు చేసే పరికరం**

ఎ) రిక్టర్ స్కేలు బి) సిస్మోగ్రామ్ సి) సిస్మోగ్రాఫ్ డి) అల్టీమీటర్

62. **భూ ఉపరితలంపై జరిగే తీవ్ర నష్టాలకు కారణమయ్యే తరంగాలు**

ఎ) P – తరంగాలు బి) S – తరంగాలు సి) L – తరంగాలు డి) పైవన్నీ

63. **మనదేశంలో అధికంగా భూకంపాలు సంభవించే రాష్ట్రం**

ఎ) అసోం బి) ఒడిశా సి) మహరాష్ట్ర డి) గుజరాత్

64. **లవణీయత అతి తక్కువగా ఉండే సముద్రం**

ఎ) హిందూ మహసముద్రం బి) బాల్టిక్ సముద్రం

సి) మృత సముద్రం డి) ఎర్ర సముద్రం

65. **‘‘వేలా తరంగాలు’’ అంటే**

ఎ) భూకంపాలు బి)సైక్లోన్‌లు సి) డోల్‌డ్రమ్‌లు డి) సునామీలు

66. **‘‘భూ భ్రమణం’’ అంటే**

ఎ) భూమి తన అక్షంపై తన చుట్టూ తాను పశ్చిమం నుంచి తూర్పుకు తిరగడం

బి) భూమి తన చుట్టూ తాను తూర్పునుంచి పశ్చిమానికి తిరగడం

సి) భూమి సూర్యుని చుట్టూ తిరగడం

డి) భూమి తన అక్షంపై తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరగడం.

67. **భూమి ఒకసారి తన చుట్టూ తాను తిరిగిరావడానికి పట్టేకాలం**

ఎ) 365 రోజులు బి) 365 $^1/_4$ రోజులు

సి) 24 గంటలు డి) 23 గంటల 56 నిముషాల 4.09 సెకన్లు

SAKSHI

68. భూ పరిభ్రమణం వల్ల –

ఎ) ఋతువులు ఏర్పడుతాయి. బి) పగలు – రాత్రి ఏర్పడుతాయి

సి) గ్రహణాలు ఏర్పడుతాయి. డి) పైవన్నీ

69. భూకేంద్ర మండలంలో ఉండే ముఖ్యమైన ఖనిజాలు

ఎ) సిలికా – అల్యూమినియం బి) నికెల్ – ఇనుము

సి) సిలికా – మెగ్నిషియం డి) పైవన్నీ

70. 1°C ఉష్ణోగ్రత పెరగాలంటే భూమిలోపలికి ఎంతదూరం వెళ్ళాలి.

ఎ) 6 మీటర్లు బి) 24 మీటర్లు సి) 32 మీటర్లు డి) 36 మీటర్లు

71. భూమధ్యరేఖపై సూర్యకిరణాలు లంబంగా పడే రోజు

ఎ) మార్చి – 21 బి)జూన్ – 21 సి) సెప్టెంబర్ – 23 డి) A ,C లు

72. ‘‘అపహేళి’’ అంటే

ఎ) భూమికి, చంద్రునికి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి

బి) భూమికి, చంద్రునికి మధ్య అత్యల్పదూరం ఉండే స్థితి

సి) భూమికి, సూర్యునికి మధ్య అత్యధిక దూరం ఉండే స్థితి

డి) భూమికి, సూర్యునికి మధ్య అత్యల్ప దూరం ఉండే స్థితి

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) ఎ | 2) బి | 3) డి | 4) బి | 5) ఎ | 6) డి | 7) సి | 8) డి | 9) బి | 10) డి |
| 11) ఎ | 12) ఎ | 13) సి | 14) సి | 15) బి | 16) ఎ | 17) డి | 18) బి | 19) బి | 20) డి |
| 21) ఎ | 22) సి | 23) బి | 24) సి | 25) డి | 26) ఎ | 27) బి | 28) సి | 29) ఎ | 30) ఎ |
| 31) డి | 32) సి | 33) ఎ | 34) డి | 35) డి | 36) బి | 37) సి | 38) ఎ | 40) బి | 41) ఎ |
| 42) సి | 43) డి | 44) బి | 45) బి | 46) ఎ | 47) డి | 48) ఎ | 49) బి | 50) డి | 51) సి |
| 52) బి | 53) ఎ | 54) బి | 55) డి | 56) బి | 57) ఎ | 58) సి | 59) ఎ | 60) డి | 61) సి |
| 62) సి | 63) ఎ | 64) బి | 65) డి | 66) ఎ | 67) డి | 68) ఎ | 69) బి | 70) సి | 71) డి |
| 72) సి | | | | | | | | | |